కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 06 డిసెంబర్ 2023 8 పేజీలు


## ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా

- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు..
- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ






**సూర్య మంథని**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మంథని బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పుట్ట మధుకర్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలిపారు. మంథని ప్రజల తీర్పును శిరసావహిస్తూ తన ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం మధ్యాహ్నం పెద్దపెల్లి (వివరాలు 2లో)

## ప్రజల హృదయాల్లో సం"జయుడు"

- అభివృద్ధి చూసి ఆదరించారు
- కాంగ్రెస్ హవా కొనసాగుతున్న జగిత్యాలలో చెక్కుచెదరని బిఆర్ఎస్



**సూర్య జగిత్యాల**

జగిత్యాల నియోజకవర్గ ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్న సమయంలోనూ జగిత్యాలలో బిఆర్ఎస్ చెక్కుచెదరలేదు. నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల హృదయాల్లో సం"జయుడి" గా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిలిచారు. అధిష్టానాన్ని



ఒప్పించి జగిత్యాల ప్రజలు కనివిని ఎరుగని రీతిలో నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసినట్టు వచ్చిన గుర్తింపు ఆయన రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి దోహదపడింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి వ్యూహాలను, బిఆర్ఎస్ నుండి విడిపోయి జాతీయ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనుక్షణం నిందారోపణలు చేస్తూ ప్రచారం చేసిన వారిని ఎదుర్కోవడం, పార్టీలో అసంతృప్తిగా ఉన్నవారిని బుజ్జగించడం చేస్తూనే (వివరాలు 2లో)

## తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా

# రేవంత్ రెడ్డి

### ఏడవ తేదీన ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



## వీడిన ఇల్లందకుంట హత్య మిస్టరీ

- భార్యభర్తల పంచాయతీకి రాలేదని...
- సర్పంచ్ భర్తను చంపాలని నిర్ణయం
- వీలుకాక సర్పంచ్ అత్తను హత్య...
- హంతకున్ని అరెస్ట్ చేసిన పోలీసులు



**సూర్య ఇల్లందకుంట**

తన భార్య భర్తల పంచాయతీకి సర్పంచ్ భర్త రాలేదని కోపంతో అతనిని చంపాలని నిర్ణయంచుకొని వెళ్లగా వీలుకాక సర్పంచ్ అత్తను హత్య చేసినట్లు,నిందితున్ని అరెస్ట్ చేశామని హుజురాబాద్ ఏసిపి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.



పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం తన భార్య తల్లి ఇంటికి వెళ్లి రాకపోవడంతో మీ గ్రామ పెద్దమనుషులతో పంచాయతీ చేసుకొని తీసుకువెళ్ళు అని అత్తమామ చెప్పడంతో ఇల్లందకుంట మండలంలోని (వివరాలు 2లో)

## చరిత్ర తిరిగి రాసిన కౌశిక్ రెడ్డి



- ఈటల కోటలో పాగా
- క్రికెటర్... ఎమ్మెల్సీ.... ఎమ్మెల్యే

**సూర్య, హుజురాబాద్**

అతని కంటే ఘనుడు.... ఆచంట మల్లన్న అన్న.... సామెత పాడి కౌశిక్ రెడ్డికి వర్తిస్తుంది. మంత్రిగా కమలాపూర్ నియోజకవర్గంలో ఏకచత్రాధిపత్యం 20 ఏళ్ల పాటు ఉన్న ముద్దసాని దామోదర్ రెడ్డిని ఓడించడం ద్వారా రికార్డు సృష్టించిన ఈటల రాజేందర్ ను అదే రీతిలో 19 సంవత్సరాల ఈటల ంంరాజేందర్ రాజకీయ ప్రస్థానాన్ని, రెండుసార్లు మంత్రిగా, ఒకవైపు టిఆర్ఎస్ లో నెంబర్ టు గా, బిజెపిలో సైతం టాప్ ప్లేస్ లో ఉన్న ఆయన ను పాడి కౌశిక్ రెడ్డి ఓడించడం ద్వారా చరిత్ర తిరిగి రాసినట్లు అయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలుగుదేశం పార్టీలో బలమైన నాయకుడిగా, జిల్లా టైగర్ గా పేరుపొందిన ముద్దసాని దామోదర్ రెడ్డిని 2004లో జరిగిన ఎన్నికల్లో ఈటల రాజేందర్ ఓడించడం ద్వారా ఎంత సంచలనం సృష్టించారో..... అదే కథ 2023లో పునరావృతం అయింది. అప్పటి వరకు పౌల్ట్రీ బిజినెస్ లో బిజీగా ఉన్న ఈటల రాజేందర్ టిఆర్ఎస్ లో చేరారు. రాజకీయాలకు కొత్తయినా ఈటల రాజేందర్ కు టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ 2004లో (వివరాలు 2లో)



# ప్రజల హృదయాల్లో సం"జయుడు"

(మొదటి పేజి తరువాయి)

ఓటర్ల హృదయాల్లో స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రస్థానం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం కు చెందిన డాక్టర్ సంజయ్ కుమార్ ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు. తండ్రి మాకునూరి హన్మంతరావ్ ప్రముఖ న్యాయవాది. పదవ తరగతి వరకు విద్యాభ్యాసం జగిత్యాల జిల్లా కేంద్రంలో అభ్యసించారు. ఇంటర్మీడియేట్ ఎస్ కే ఎన్ ఆర్ కళాశాలలో చదివారు అనంతరం డిగ్రీ నిజాం కళాశాల హైదరాబాద్ లో పూర్తి చేశారు..ఎంబీబీఎస్ 1981 విజయవాడ సిద్దార్థ మెడికల్ కళాశాలలో చేరి 86 లో పూర్తి చేసి అనంతరం కర్ణాటక దావన్ గిరి లో పీజీ పూర్తి చేశారు.పీజీ అనంతరం ఉయ్యూరులోని ఓ ఛారిటీ ఆస్పత్రిలో విశేష వైద్య సేవలు అందిచారు. అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మెట్ పెల్లిలో కంటి దవాఖానను ప్రారంభించిన డా.సంజయ్ అనతి కాలంలోనే ఉచిత ఆపరేషన్లు చేస్తూ నిరుపేదల మన్ననలు చురగొన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలో పావని కంటి ఆస్పత్రిని ఏర్పాటు చేసి నిరుపేదల పాలిట దేవుడిగా నిలిచారు. ఎంతలా అంటే నేటి వరకు డైబ్బై వేల వరకు కంటి శస్త్రచికిత్సలు నిర్వహించగా ఇందులో ముప్పై వేల ఆపరేషన్లు ఉచితంగా జరిగాయంటే నిరుపేదల పాలిట ఆయన ఓ డాక్టర్ గా కాకుండా సేవకుడిగా నిలిచారు. ఉచిత వైద్యంతో పాటు ఆపి రోటరి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లద్దాలతో పాటు మందులను అందజేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎల్ రమణ కు అత్యంత సన్నిహితుడైన సంజయ్ కుమార్ రాజకీయాలపై ఉన్న ఆసక్తితో 2013 లో అప్పటి టి ఆర్ ఎస్ పార్టీలో చేరి నియోజకవర్గ ఇంచార్జిగా వ్యవహరించారు. 2014 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజారిటీ తో ఓడిపోయారు. అయినప్పటికి నియోజక వర్గాన్ని అంటిపెట్టుకుని ఉంటూ 2018 ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని విశేష అభివృద్ధి చేసిన సంజయ్ కుమార్ ను జగిత్యాల ప్రజలు రెండో సారి ఆదరించారు. ఈ సారి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయి నప్పటికీ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తున్న డా. సంజయ్ కుమార్ సేవలను ప్రజలు కొనియాడుతున్నారు

# వీడిన ఇల్లందకుంట హత్య మిస్టరీ

(మొదటి పేజి తరువాయి)

కనగర్తి గ్రామ సర్పంచ్ మట్ట రజిత భర్త వాసుదేవరెడ్డి దగ్గరికి వెళ్ళి నా భార్య పంచాయితీ కి పెద్దమనిషిగా నాకు మద్దతుగా అత్తగారింటికి వచ్చి మెప్పించి నా భార్యని తీసుకురావడానికి సహకరించాలని అదే గ్రామానికి చెందిన ముద్దాయి రామంచ కుమార్ (24) అనే వ్యక్తి ప్రాధేయపడ్డాడు .అతనిపై నమ్మకం లేక రానందుకు కక్ష పెంచుకొని సర్పంచ్ భర్త వాసుదేవరెడ్డి తల్లి లక్ష్మిని సోమవారం సాయంత్రం 6 గంటలకు ఇంటి ముందు కూర్చున్న మృతురాలిని నీ కొడుకు ఎక్కడ అని అడగగా నిరాకరించినందుకు కత్తితో విచక్షణ రహితంగా చాతి పొట్టలో నాలుగు పోట్లు పొడిచి హత్య చేసినట్లు హుజురాబాద్ ఏసిపి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. రామంచ కుమార్ యువకుడు గత ఎనిమిది నెలల క్రితం వివాహం కాగా కనగర్తి గ్రామంలో భార్యతో జీవనం కొనసాగిస్తూ తాగుడుకు బానిసై భార్యతో కాపురం చేయకపోగా కుమార్ భార్య తల్లి ఇంటికి వెళ్లింది. కుమార్ రెండు మూడుసార్లు భార్యను తీసుకురావడం కోసం అత్తగారింటికి వెళ్లగా మీ గ్రామ పెద్దమనుషులను తీసుకువచ్చి పంచాయతీ చేసి నీ భార్యని తీసుకుపో అని అత్త మామ చెప్పారు.దీనితో కుమార్ తన స్వగ్రామం లోని సర్పంచ్ భర్త వాసుదేవ రెడ్డికి గత మూడు నెలల క్రితం కలిసి జరిగిన విషయం చెప్పగా ఆయన ఇతనిపై నమ్మకం లేనందున రానని చెప్పడంతో వ్యక్తిగతంగా కక్ష పెంచుకొన్నాడు. సర్పంచ్ భర్తను చంపడానికి నిర్ణయించుకొని ప్లాన్ ప్రకారం జమ్మికుంటలో కత్తి కొనుక్కొని ..కారప్పొడి సంచిలో పెట్టుకొని సోమవారం సాయంత్రం ఐదు గంటలకి వాసుదేవ రెడ్డి ఆచూకీ కోసం గ్రామ పంచాయతీ ఆఫీస్ కి వెళ్లి పంచాయతీ తలుపులు పగలగొట్టి స్థానికులు బెదిరించడంతో తిరిగి సర్పంచ్ భర్త ఇంటికి వెళ్లిన హంతకుడు వాసుదేవ రెడ్డి తల్లి లక్ష్మిని నీ కొడుకు ఎక్కడ అని అడగగా నిరాకరించడంతో కేకలు వేసేసరికి వృద్ధురాలను కత్తితో హత్య చేసి వెళ్లినట్లు అంతకుడు చెప్పినట్లు ఏసిపి తెలిపారు. కాగా మంగళవారం అంతకుడు రామంచ కుమార్ ఆచూకీ కోసం గాలించి పక్క సమాచారంతో పట్టుకొని విచారించగా ఇట్టి పై విషయాన్ని తెలిపినట్లు పేర్కొన్నారు. మృతురాలు కొడుకు వాసుదేవ రెడ్డి ఫిర్యాదు మేరకు హంతకుడి పై ఐపీసీ సెక్షన్ ప్రకారం 436,307, 302. లు కేసు నమోదు చేసినట్లు ఏసిపి తెలిపారు ఈ కేసును చేదించిన ఐడి పార్టీ పోలీసులు, జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ ,ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ లను సిపి అభినందించినట్లు పేర్కొన్నారు.

# చరిత్ర తిరిగి రాసిన కౌశిక్ రెడ్డి

(మొదటి పేజి తరువాయి)

కమలాపూర్ శాసనసభ టికెట్ ను కేటాయిం చారు. ఈటలకు టికెట్ కేటాయించినందుకు రాజకీయాలకు కొత్త అయిన ఈటల దామోదర్ రెడ్డిని ఏం ఢీ కొంటాడని, ఇది ఓడిపోయే సీట్ అని ఆ రోజుల్లో చాలా మంది రకరకాలుగా వ్యాఖ్యానించారు. కానీ టిఆర్ఎస్ గాలిలో ఈటల రాజేందర్ ముద్దసాని దామోదర్ రెడ్డిని ఓడించి రికార్డు సృష్టించారు. తర్వాత కాలంలో నియోజకవర్గాల పునర్విభజన సందర్భంగా కమలాపూర్ నియోజకవర్గం హుజురాబాద్ నియోజకవర్గంలో కలిపివేశారు. దీంతో ఈటల హుజురాబాద్ నియోజకవర్గంకు వచ్చారు. వీణవంక మండల కేంద్రానికి చెందిన పాడి సాయినాథ్ రెడ్డి కుమారుడైన పాడి కౌశిక్ రెడ్డి మొదట క్రికెటర్ గా మన దేశం తరపున ఆడుతూ.... రాజకీయాలకు దూరంగా ఉండేవాడు. టిఆర్ఎస్ ఆవిర్భవించిన తొలినాళ్లలో వీణవంక జడ్పిటిసిగా సాయినాథ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత కాలంలో కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వైఎస్ అభిమానిగా ఆ పార్టీలో కొనసాగారు. 2018లో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ తరపున హుజురాబాద్ నియోజకవర్గం నుండి అప్పటికే మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ పై పోటీ చేశారు. విశేష రాజకీయ అనుభవం ఉన్న ఈటల ముందు రాజకీయాలకు కొత్తవాడైన పాడి కౌశిక్ రెడ్డి నెగ్గుక రాగలుగుతాడని పలువురు భావించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేసి ఈటల సీటు డౌటు అనే పరిస్థితి తీసుకొని వచ్చాడు. ఒక దశలో గెలుపు బాటలో కౌశిక్ రెడ్డి ఉన్నాడన్న ప్రచారం జరిగింది. కానీ అప్రమత్తమైన ఈటల టిఆర్ఎస్ గాలితో విజయం సాధించారు. తరువాత జరిగిన పరిణామాల్లో ఈటల రాజేందర్ టిఆర్ఎస్ ను వీడడం.... బిజెపిలో చేరడం.... కాంగ్రెస్ పార్టీ నుండి కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ లో చేరడం.. జరిగిపోయింది. ఉప ఎన్నికల ఫలితం నేపథ్యంలో చురుకైన నాయకుడు హుజురాబాద్ లో అవసరమని భావించిన పార్టీ అధిష్టానం కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టింది. ఎమ్మెల్సీగా ఉంటూ హుజురాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. దీంతో సీఎం కేసీఆర్ కౌశిక్ రెడ్డికి ప్రభుత్వ విప్ గా ఎంపిక చేశారు. ఉప ఎన్నికల లో జరిగిన పొరపాటు మరోసారి జరగకుండా ఉండేందుకు కౌశిక్ రెడ్డి ని నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించాలని సూచించింది. దాంతో కౌశిక్ రెడ్డి సైతం విరామం లేకుండా ఎల్లప్పుడూ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేవాడు. ఇదే సందర్భంలో ఈటల రాజేందర్ నియోజకవర్గానికి పెద్దగా రాకపోవడం, అంటి ముట్టనట్లు ఉండడం జరిగింది. టికెట్లు నిర్ణయం కాక ముందు నుండే కౌశిక్ రెడ్డి ఆరు నెలల పాటు నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలకు దగ్గరగా అయ్యాడు. తన తండ్రిని కుట్ర చేసి జడ్పిటిసి గా ఓడించిన ఈటల రాజేందర్ ను ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో దీర్ఘకాల వ్యూహాన్ని అమలుపరిచాడు. ఎన్నికల నగారా మొగగానే కౌశిక్ రెడ్డి ప్రజలను కలుస్తూ నాయకులను సమన్వయపరుస్తూ ముందుకు సాగాడు. ఉప ఎన్నికల సందర్భంగా కొంత మంది నాయకులు కోవర్టులుగా



పని చేశారని ప్రచారం జరగడంతో ప్రతి ఒక్క నాయకుని వ్యక్తిగతంగా కలిసి మనస్ఫూర్తిగా పనిచేయాలని, లేకపోతే పార్టీ మారవచ్చని చెప్పేవారు. దీంతో కొంతమంది నాయకులు సైతం ఒకే వైపు ఉంటామని మనస్ఫూర్తిగా పనిచేశారు. ఒకరిద్దరు నాయకులు ఎన్నికల సమయంలో పార్టీ మారినా కూడా ప్రజలను, కార్యకర్తలను నమ్ముకొని ఎన్నికల ప్రచారం కౌశిక్ రెడ్డి నిర్వహించారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఇతర నాయకుల సలహాలు, సూచనలతో ప్రచారాన్ని నిర్వహిం చారు. ఇంతే కాకుండా కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి సైతం నియోజ కవర్గంలోని పలు ప్రాంతాలను పర్యటించడమే కాకుండా తన భర్తను గెలిపించాలని, ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజల ను కోరింది. ఆమె మాటలు ముఖ్యంగా మహిళల మనసుకు తాకిందని చెప్పవచ్చు. దీనికి తోడు కౌశిక్ రెడ్డి కూతురు శ్రీనికా రెడ్డి మాటలు కూడా ఓటర్లను కారు వైపు మల్లే విధంగా చేశాయి. ఉదయం 7 గంటల నుండి అర్ధరాత్రి వరకు కూడా కార్యకర్తల ఇండ్లకు వెళ్లి ప్రచారం చేసేవాడు. ఎన్నికల అనంతరం కూడా తాను తప్పక విజయం సాధిస్తాం అనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల్లో ఈటల రాజేందర్ పై కౌశిక్ రెడ్డి విజయం సాధించడం, ఈటల రాసిన చరిత్రను కౌశిక్ రెడ్డి తిరిగి రాశారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఈటల రాజేందర్ పై కౌశిక్ రెడ్డి విజయం సాధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిందని చెప్పవచ్చు.

## ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కలెక్టర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించనున్నట్లు తెలిపారు. తన సతీమణి మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కూడా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## కేబినేట్లో జీవన్ రెడ్డికి చోటు....?

**- ఎమ్మెల్సీ కోటాలో ఛాన్స్**

**సూర్య జగిత్యాల**



కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కాంగ్రెసు సీనియర్ నాయ కులు తాటిపర్తి జీవన్ రెడ్డికి కొత్తగా తెలంగాణలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్‌లో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. జగిత్యాల నుండి ఎమ్మెల్యేగా పోటీచేసి పరాజయం పొందినప్పటికి ఎమ్మెల్సీగా మార్చ్ 2025 వరకు పదవీకాలం ఉండడంతో పాటు ప్రతి అంశంలోను పట్టు కలిగి ఉండడం, రాజకీయ అనుభవం,పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లోనూ ,2014లో జగిత్యాల ఎమ్మెల్యేగా ఎన్నికై ఉత్తర తెలంగాణ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠతకు పాటుపడ్డారు. కేసీఆర్ పై రెండుసార్లు కరీంనగర్ ఎంపీగా కాంగ్రెసు అధిష్టానం ధీటైన అభ్యర్థిగా జీవన్ రెడ్డిని పోటీలో ధింపింది. రెండు సార్లు మంత్రిగా, ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగు తున్న జీవన్ రెడ్డి అవసరాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంచి పోర్టు ఫోలియో కట్టబెడుతారని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్షాలను ఎదుర్కోవడంలో జీవన్ రెడ్డి సరైన నాయకుడన్న పేరుంది. వీటన్నిటితో పాటు ,రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంట్ స్థానాల్లో పార్టీని ,అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడే సమర్థ నాయకుడని భావించి, ఓటమి చెందినప్పటికి ఎమ్మెల్సీ కోటలో జీవన్ రెడ్డికి మంత్రి పదవిలోకి తీసుకుంటారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చజోరుగా సాగుతోంది.

## శరణుఘోశతో మారుమోగిన అల్ఫోర్స్

**- ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ మహొత్సవం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మేన్క్యాంపస్ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోతమాచార్యులు గురుస్వామి (గూడెం స్వామి) మార్గదర్శకమున శాస్త్రోంగా వేద మంత్రాల మధ్య పదునెట్టంబడి పూజను సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలనతో శ్రీ మహా గణపతికి పూజను నిర్వహించి దేదిప్యమానంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మహాపడి పూజ చేయడం పూర్వ జన్మ సుక్రుతమని, ఎన్నో ఆటంకాలను తొలగించి సర్వశుభాలను పొందడానికై మార్గాన్ని సుగమం చేస్తుందని తెలుపుతూ మహాదేవుని పుత్రుడైన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు పుష్కలంగా పొందడానికై వారి కార్యాలను అత్యంతభక్తిశ్రద్ధలతో ఆచరించి జీవనాన్ని ఆటంకంలేకుండా కొనసాగించడానికై దోహద పడుతుందని చెప్పారు. అంతటి మహిమ గల స్వామి యొక్క ఆశీస్సులను విశేషంగా సమాజాభివృద్ధికై విశ్వ శ్రేయస్సుకై పలు కార్యక్రమాలను ఆధ్యాత్మిక చింతనతో చేపడుతూ ముందుకు కొనసాగుతున్నామని చెప్పారు. వేడుకల్లో భాగంగా పలు దీక్షాపరులు ఆలపించిన అయ్యప్ప గేయాలు, ప్రత్యేకంగా దిగు దిగు నాగ నాగన్న, శబరికొండల్లో వెలసిన అయ్యప్ప, ధర్మశాస్త్ర సన్నిదిల్లో కొలువైన అయ్యప్ప గేయాలు చాలా అలరింపచేసాయి. దీక్షాపరులు చేసిన నృత్యాలతో ఉత్సాహం రెట్టిం పైనది.అనంతరం విచ్చేసిన దీక్షాపరులకు అల్పాను ఏర్పాటు చేయడం జరిగనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 వందల మంది అయ్యప్ప దీక్షా పరులు, పాఠశాలల, కళాశాలల సిబ్బంది, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.

ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31వ తేది వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.



**డిజెలపై వినియోగం పై నిషేధాజ్ఞలు పొడగింపు**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31వ తేది వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

**డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31వ తేది వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు రెండవ విడత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. హుజురాబాద్ మండలంలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థిని, విద్యార్థుల కోసం రెండో విడత పాఠ్యపుస్తకాలు 6,048 పదవ తరగతి విద్యార్థుల కోసం అభ్యాస దీపిక పుస్తకాలు 1148 ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకాలను మండలంలోని 30 ప్రాథమిక పాఠశాలలకు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు, 18 ఉన్నత పాఠశాల లకు రెండు రోజుల్లో సరఫరా పూర్తి అవుతుందని ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిఆర్పిలు గూండా రాజిరెడ్డి, రంగు దామోదరచారి, రవిబాబు, సుధామన్, మధు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బలగాలకు ఘన వీడ్కోలు

**సూర్య, జమ్మికుంట**

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కేంద్ర బలగాలు తరలివచ్చాయి. జమ్మికుంట పత్తి మార్కెట్ లో శిబిరం ఏర్పాటు చేసుకొని, నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమున్న చోట తమ సేవలను అందించారు. గత నెల 30న జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంలో కేంద్ర బలగాలు కీలక పాత్ర పోషించాయి. ఎన్నికలతో పాటు ఫలితాలు కూడా రావడం, ఎలక్షన్ కమీషన్ ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో పూర్తి సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, ప్రశాంతంగా జరిగిన ఎన్నికలకు సహకరించిన కేంద్ర బలగాలకు ఏసిపి జీవన్ రెడ్డి ఘన సన్మానం చేశారు. వారిని పూలమాల లతో సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ రమేశ్, రూరల్ సిఐ కిశోర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే గా మేడిపల్లి సత్యం ను భారీ మెజారిటీ తో గెలిపించినందుకు చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు బిసి సెల్ అధ్యక్షులు, కౌన్సిలర్ కొట్టె అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమ పార్టీ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు

### -డిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి ఘన విజయాన్ని, ఒకేసారిగా ఇంతమంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీకి అందించినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, డీసీసీ పి.ఆర్.ఓ దొంతి గోపి ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రకటించినటువంటి అన్ని 6 గ్యారంటీ పథకాలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన కొనసాగిస్తుందని, అలాగే కరీంనగర్ జిల్లాలో ఇక కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలమంతా కలిసి కృషి చేస్తామని, కరీంనగర్ కు సంబంధించినటువంటి నాయకులు పొన్నం ప్రభాకర్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంలు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం చాలా సంతోషాన్ని కలిగిస్తున్నదని, అలాగే కరీంనగర్ లో కాంగ్రెస్ నాయకులు అందరు కూడా ఈ ఉత్సాహాన్ని రెట్టింపుగా చేసుకొని నగరంలో కాంగ్రెస్ పట్టు సాధించడానికి ఇక ముందు ప్రణాళిక చేస్తామని తెలిపారు.

## కోరా పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని కోరా ఉన్నత పాఠశాలలో వాసన్ కంటి సంరక్షణ హాస్పిటల్ సిబ్బంది ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహంచారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి యొక్క ఆరోగ్య దృష్ట్యా పాఠశాల యాజమార్యం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంబించగా డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. సింహాచలం హరిక్రిష్ణ , సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో విటమిన్-ఎ లోపం వల్ల కంటి సమస్యలు ఎదుర్కొటున్నారని బలమైన ఆహారం పోషకాలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులు సరైన సమయంలో తీసుకోవాలని కంటి సమస్యలు రాకుండా మొబైల్ ఫోన్ని పిల్లలకు ధూరంగా ఉంచాలని సరైన వెలుతురులో చదువుకోవాలని " సర్వేంద్రియానాం నయనం ప్రధానం" కాబట్టి కంటిని ఆరోగ్యంగా చూసుకోవాలని. కంటితోనే మనం అందరిని చూడగలమని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు శ్రద్ధ వహించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయబృందం పాల్గొని కారక్రమాన్ని విజయవంతం చేశారు.

## హుజురాబాద్‌లో కాంగ్రెస్ సంబరాలు

**సూర్య హుజురాబాద్,**

తెలంగాణ రాష్ట్ర సీఎంగా ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం పట్ల మంగళవారం రాత్రి హుజరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పథకాలతో అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఫారములు చేస్తారని అన్నారు పేదల పక్షాన నిలబడి వారి బాగోగుల కోసం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు తోట రాజేందర్ ప్రసాద్ కాలి దు హుస్సేన్ శ్రీనివాస్ పటేల్ పుష్పలత సుశీల యమదగ్ని చంద్రశేఖర్ రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకాగ్రతను అలవర్చుకుంటే విద్యారంగంలో రాణించవచ్చు

### - వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి

**సూర్య,చొప్పదండి**



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏకాగ్రతను అలవర్చుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి అన్నారు.ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు తమకు విద్యను అందిస్తున్నప్పుడు చెప్పే పాఠము ఏకాగ్రతతో ఎలాంటి ఆలోచన మనసులో లేకుండా వింటే సులువుగా అర్థం అవుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదువును నేర్చుకోవాలని సూచించారు. సమయాన్ని వృధా చేయవద్దని గడిచిన కాలం తిరిగి సంపాదించలేమని విద్యార్థులకు సూచించారు. విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందు ఉండాలని కోరారు.పది జీపీఏ సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళితే విజయాన్ని సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల వైస్ ప్రిన్సిపల్ అలివేల దీప్తి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య జమ్మికుంట**

ప్రపంచ నేల దినోత్సవ సందర్భంగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేల పలు రకాలుగా విచక్షణారహితంగా రసాయనిక మందులు వినియోగించడంతో నిస్సారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.భూమిలో సూక్ష్మ పోషకాలు లోపిస్తున్నాయన్నారు దీంతో మనం తీసుకునే ఆహారంలోనూ సరైన పోషకాలు అందడం లేదన్నారు. పంట మార్పిడి సేంద్రియ ఎరువుల వినియోగము, ప్లాస్టిక్ నిర్మూలన తదితర పద్ధతులతో నేల పరిరక్షణను కాపాడవచ్చన్నారు.నేల సూక్ష్మ పోషకాలను పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేల పరీక్షలను పరిరక్షణను దృష్టి సారించాలన్నారు. జమ్మికుంట వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నేల పరిరక్షణకు సేంద్రియ పద్ధతులు పాటించాలన్నారు. ఆత్మ కరీంనగర్ పిడి ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులతో పాటు ప్రతి ఒక్కరూ నేల పరిరక్షణ కు కృషి చేయాలన్నారు. సమావేశంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్ తక్కువ సమయంలో నేల పరీక్ష కిట్లపై అవగాహన కల్పించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి విజయ్. గోపాల్ రెడ్డి. సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, ప్రశాంతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో స్కౌట్స్,గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక మంకమ్మ తోటలోని పారమిత పాఠశాలలో మంగళవారం స్కౌట్స్,గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా స్కౌట్స్,గైడ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పారమిత పాఠశాల డైరెక్టర్స్ వినోద్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ జిల్లా అధికారులను గైడ్ కెప్టెన్, స్కౌట్స్ మాస్టర్లను అభినందించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ప్రశాంత్, హనుమంతరావు ప్రధానోపాద్యాయులు బాలాజీ, పాఠశాల డైరెక్టర్స్ వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాద్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, స్కౌట్స్ గైడ్స్ కార్యదర్శి కంకణాల రాంరెడ్డి, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్స్ రాజశేకర్, నాగరాజు, శ్రీను నాయక్, సమన్వయ కర్తలు ఉపాద్యాయులు విధ్యార్థులు పాల్గొన్నారు.




# అదుపు తప్పి ఇల్లును ఢీకొట్టిన డిసిఎం వ్యాను

**సూర్య, మెట్‌పల్లి టౌన్**

మెట్ పల్లి మండలం వెల్లుల గ్రామ శివారులో, డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపు తప్పి ఇల్లును ఢీ కొట్టింది డీసీఎం వ్యాను. ఈ ఘటన సోమవారము అర్ధరాత్రి పదిన్నర గంటల సమయంలో చోటో చేసుకుంది. వివరాల్లోకి వెళితే. వెల్లుల్ల గ్రామానికి చెందిన బబ్బిలి నర్సయ్య చనిపోవడంతో, భార్య సాయమ్మ ఇంట్లోనే ఉంటుంది. ఆమె కొడుకు గణేశ్ జీవనోపాధి కోసం దుబాయి వెళ్లగా, కోడలు సౌందర్యతోపాటు, మనవడు, మనవరాలుతో కలిసి ఇంట్లోనే ఉంటుంది. ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకుని, కోడలు సౌందర్య తన ఇద్దరు పిల్లల్ని తీసుకొని నిజామాబాద్ లో గల తన తల్లిగారి ఇంటికి వెళ్ళింది. కాగా, సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో, మండలంలోని కేసీఆర్ తండా నుండి వడ్లను లోడ్ చేసుకున్న డిసిఎం వ్యాను మెట్ పల్లి వైపు తీసుకొస్తున్నాడు సంబంధిత డ్రైవర్. ఐతే, వెల్లుల్ల గ్రామ శివారు క్రాసింగ్ వద్ద రోడ్డును గమనించకుండా డ్రైవర్ అతివేగం వ్యానును నడుపడంతో, అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ ఇంటిని బలంగా ఢీ కొట్టింది. దాంతో, కిటికీ మరియు వెనుకభాగంలోని గోడ బద్దలైంది. కాగా, సోమవారం రాత్రి ఇంటి యజమానురాలు బబ్బిలి సాయమ్మ హాలులో పడుకుని ఉండటం వల్ల, అర్ధరాత్రి పెద్ద శబ్దం వినబడగానే, ఆమె వెళ్లి బెడ్ రూం తలుపులు తీసి చూసింది. రూములో మొత్తం దుమ్ముతో, గోడ కూలిపోయి ఉంది. ఈ సంఘటన చూసిన సాయమ్మ భయంతో, విషయాన్ని స్థానికులకు సమాచారం అందించింది. అంతేగాక, పుట్టింటికి వెళ్లిన కోడలుకు కూడా, జరిగిన విషయాన్ని ఫోను ద్వారా తెలిపింది. మంగళవారం హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకొన్న సౌందర్య, ఆమె తల్లి బోరున విలపించారు. ప్రతిరోజు మాదిరి, తను అదే ఇంట్లో పిల్లలతో పడుకొని ఉంటే తమ పరిస్థితి ఏమై ఉండేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా తమకు న్యాయం చేయాలని సౌందర్య కోరింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.









## ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని రాం సాగర్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ నీ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాస్ మంగళ వారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెల్ నెస్ సెంటర్ రిజిష్టర్ రికార్డ్సులను పరిశీలించారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న వెల్ నెస్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ. శ్రీనివాస్, వైద్యాధికారిని పరమేశ్వరి, సి.హెచ్.ఓ. వి.రాజశేఖర్, ఎం.ఎల్.హెచ్.పి. నవనీత, ఏ.ఎన్.ఎం. లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

### యునైటెడ్ ముస్లిం మైనార్టీ స్టేట్ సెక్రటరీగా

## మహమ్మద్ ముజాహిద్ నియామకం

**సూర్య,కోరుట్ల టౌన్**



యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ రాష్ట్ర స్టేట్ జర్నల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషా మహమ్మద్ ముజాహిద్ ని జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజొద్దిన్ రాష్ట్ర స్టేట్ జనరల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషాకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థకు బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అదేవిధంగా జగిత్యాల జిల్లా మైనార్టీ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలియజేశారు. అదేవిధంగా జగిత్యాల,కోరుట్ల,మెట్పల్లి ముస్లింలకు ప్రభుత్వ చేపట్టిన పథకాలు ముస్లింలకు అందలేదు దాని గురించి పోరాడుతామని మహమ్మద్ ముజాహిద్ అన్నారు.జగిత్యాల జిల్లా మైనార్టీ రిపోర్టర్లకు డబల్ బెడ్ రూమ్ పోయిన ప్రభుత్వం ఇవ్వలేదు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మైనార్టీ రిపోర్టర్లకు న్యాయం చేస్తానని చెప్పినారు. అదేవిధంగా మైనార్టీ లోన్లు పోయిన ప్రభుత్వం ఇవ్వలేదు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. జగిత్యాల జిల్లాలో మైనార్టీ ముస్లిం ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ 24 గంటలు ఎల్లవేళలా సేవ చేస్తానని వాళ్ళ హక్కుల కోసం పోరాడతారని తెలియజేశారు. ఈ ఆర్గనైజేషన్లో జగిత్యాల,కోరుట్ల,మెట్పల్లి ప్రజలు భారీగా చేరాలని మహమ్మద్ ముజాహిద్ మనవి చేశారు.



## కొడిమ్యాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా మంగళవారం రోజు జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత కేంద్రం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆశాలకి గురించి మిషన్ శక్తి స్కీం గురించి మహిళా సాధికారత గురించి, 181- సఖీ ,1098 –చైల్డ్ హెల్ప్ లైన్, వివిధ హెల్ప్ లైన్ ల గురించి వివరించడం జరిగింది ,మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలపడం జరిగింది, 60 సంవత్సరాల దాటిన వయవృద్ధులకు పింఛన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా ,14567 నెంబర్ కు ఫోన్ చేయాలి అని సూచించారు, వికలాంగుల పింఛన్లు సదరం సర్టిఫికెట్ల కోసం, ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్న 145326 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో సుకన్య సమృద్ధి యోజన, బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగింది. సఖి అందించే సేవల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. పరమేశ్వరి మెడికల్ ఆఫీసర్లు,%ఎ%. రాజశేఖర్ %జనూ% ఆశాలు, ఏఎన్ఎంలు,డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని, సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, హేమశ్రీ పాల్గొనడం జరిగింది.



## వల్లంపల్లి లో మున్నూరు కాపుల సంబరాలు

**సూర్య మేడిపల్లి**

తమ మున్నూరు కాపు బిడ్డ వేములవాడ నియోజక వర్గం ఎమ్మెల్యే గా గెలుపొందటంతో మండలంలోని వల్లంపల్లి గ్రామంలో మంగళవారం రోజు మున్నూరు కాపు సంఘం సభ్యులు స్వీట్లు పంచి సంబరాలు చేసుకొన్నారు.ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాల పోరాటాల కళ నెరవేరిందని అన్నాడు.20ఏండ్లుగా దొరలమీద పోరాటం చేసిన బీ సీ బిడ్డ చేసిన నిరంతర కృషికి పలితం దక్కిందని,రాష్ట్రంలో మున్నూరు కాపు సామాజిక వర్గం మెరుగైంది అని కావుననే దొరల గడీ పాలనను బద్దలుకొట్టి మా బడుగు బలహీన బీ సీ సామాజిక మున్నూరు కాపు బిడ్డ ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు ఉండాలని నియోజక వర్గ ప్రజలందరి కోరిక అని అన్నాడు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన జగిత్యాల టిజెఎస్ నాయకులు

**సూర్య జగిత్యాల**

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమాల రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను జగిత్యాల జిల్లా టిజెఎస్ నాయకులు మంగళ వారం హైదరాబాద్ వెళ్లి కలిశారు. టిజెఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కేశపాక తరుణ్, నాయకులు గోగుల రాజు తదితరులు మంగళ వారం హైదరాబాద్ వెళ్లి ఆచార్య కోదండరాంను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో సాధించిన ఎన్నికల ఫలితాల దృష్ట్యా కోదండరామ్ ను వారు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతుతో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై, కొన్ని చోట్ల ఓటమికి గల కారణాలపై కూలంకషంగా వారు చర్చించారు. నూతన ప్రభుత్వ ఏర్పాటు విధానం, టిజెఎస్ పక్షాన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రజా సమస్యలను, అమరవీరుల త్యాగాలు, ఉద్యమ కారుల గుర్తింపు తదితర విషయాలపై చర్చించారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు, తెలంగాణ జన సమితి పాత్రపై కూడా వారు మాట్లాడారు.





## కొడిమ్యాల మోడల్ స్కూల్ లో విద్యార్థుల నిరసన

### సబ్జెక్ట్ టీచర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని మోడల్ స్కూల్ ఎదుట విద్యార్థులు నిరసన తెలిపి ఆందోళన చేశారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న ఉపాధ్యాయులు లేక పోవడం తో సరియైన విధంగా తరగతులు జరగడం లేదు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, లకు సంబంధించిన ఉపాధ్యాయులు లేక పోవడం వల్ల పూర్తి స్థాయిలో చదవలేక ఇబ్బంది పడుతున్నా%శీ% అని బాధపడ్డారు. అనేక సార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోక పోవడం తో ఈ రోజు ఇలా చేయడం జరిగింది. అని కనీసం ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నియామకాలు చేపట్టి మాకు సరియైన న్యాయం చేయాలని కోరారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ రెండు సార్లు సంబందించిన ఉపాధ్యాయుల నియామకాల కోసం నోటిఫికేషన్ ఇచ్చిన ఎవరు కూడా ధరకాస్తు చేయలేదు అని తెలిపారు.

## కొండగట్టు అంజన్న ఆలయ ధర్మకర్త పదవికి పోచమల్ల ప్రవీణ్ రాజీనామా

**సూర్య మల్యాల**



కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త పదవికి రామన్నపేట గ్రామానికి చెందిన పోచమల్ల ప్రవీణ్ రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆలయ ఈవో వెంకటేష్ కు రాజీనామా పత్రాన్ని అందజేశారు బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ఆలయ ధర్మకర్త పదవిని కాంగ్రెస్ పార్టీ హయాంలో తాను కొనసాగించడం సమంజసంకాదని రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు

## రాయికల్ లో నేడు అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నేడు బుదవారం అయ్యప్ప స్వామి వారి ఆరట్టు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ తెలిపారు.ఉదయం 9 గంటలకు ఆలయం నుంచి శోభయాత్రగా తరలివెల్లి,రాయికల్ పెద్ద చెరువులో స్వామివారికి చక్రస్నానం,అభిషేకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు సింగని రమేష్,కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బోధన అభ్యాస సామాగ్రి (టి.ఎల్.ఎం)విధానంతో విద్యాబోధన చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - కాచాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య జూలపల్లి**

విద్యార్థులకు తరగతి గదిలో తప్పనిసరిగా టి.ఎల్.ఎం విధానం ద్వారా విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మండలంలోని కాచాపూర్ మండల ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు.కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ కు నీటి సరఫరా అందించేందుకు 35 వేల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు.పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదవడం రాయడంలో విద్యార్థులకు ఉన్న ప్రావీణ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే చదవడం,రాయడం కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంచుతూ ప్రత్యేక శ్రద్ధ కనబరిచినప్పుడే ఉపాధ్యాయుని యొక్క జీవితం సార్థకృతి పొందుతుందని కలెక్టర్ అన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు బోధన మెలకువలతో విద్యార్థుల యొక్క స్థాయిని నిర్ధారించి వారికి ప్రత్యేక విద్యా బోధన చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పి.ఎం. షేక్,గ్రామ



సర్పంచ్ బంటు ఎల్లయ్య, ఎంపీటీసీ శ్రీలత,ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్యేలను కలిసిన ఎంపిపి

**సూర్య. ఇల్లంతకుంట**



ఇటీవల గెలిచిన అసెంబ్లీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మానకోం దూరు, హుస్నాబాద్ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, పొన్నం ప్రభాకర్ గౌడ్ లను హైదరాబాద్ లో ఇల్లంతకుంట ఎంపిపి వుట్కూరి వెంకట రమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.



## కందికట్కూర్ ఎల్లమ్మ దేవత కు కాంగ్రెస్ మొక్కు చెల్లింపు

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని కందికట్కూరు గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా, మానకొండూరు నియోజకవర్గఎమ్మెల్యే గా కవ్వంపల్లి సత్యనారాయణ అధిక మెజార్టీతో గెలవగా,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించినట్లు వారుతెలిపారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందికట్కూరు మాలల సంక్షేమ నూతన కమిటి ఎన్నిక

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు గ్రామ అంబేద్కర్ మాలల సంక్షేమ సంఘ నూతన కమిటిని మంగళవారం ఎన్నికయింది. అధ్యక్షులు గాగుర్రం తిరుపతి, ఉపాధ్యక్షులుగా పెద్దూరు సురేష్, ప్రధాన కార్యదర్శిగా ల్యాగల వెంకటేష్, కోశాధికారిగా న్యాత చంద్రయ్య, ప్రచార కార్యదర్శిగా పబ్బతి లస్మయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి శోభాయాత్రను విజయవంతం చేయండి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆరట్టు కార్యక్రమాన్ని బుధవారము నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు విజయవంతం చేయాలని ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు చీదు రాల నారాయణ గురు స్వామి స్వాములను కోరారు.ఉదయం 7 గంటలకు స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం ఐబి రోడ్డు నుండి శోభాయాత్ర ప్రారంభమై మహాదేవ స్వామి ఆలయానికి చేరుకొని స్వామి వారు అభిషేకాలు జరిపించుకొని తిరిగి మరల మహాదేవ ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా మన అయ్యప్ప దేవాలయానికి స్వామి వారు చేరుకుంటారు.కావున అయ్యప్ప స్వాములు అందరూ దయచేసి ఇట్టి గొప్ప కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు అయి మన అయ్యప్ప ఆలయ పండుగను గొప్పగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఉదయం ఏడు గంటల వరకు ఐబీ రోడ్ లోని హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకోవాలన్నారు.

## విద్యుత్ అంతరాయం

**సూర్య బోయిన్ పల్లి**

మండల పరిధి లోని సబ్ స్టేషన్ లలో మెయింటెనెన్స్ కారణంగా పలు గ్రామాలలో వెంకట్రావుపల్లి మల్లాపూర్ మానువాడ నర్సింగాపూర్ కొత్తపేట కొదురుపాక వరద వెల్లి నీలోజుపల్లి బోయిన్పల్లి రామన్నపేట రత్నంపేట తడగొండ మర్లపేట దేశాయిపల్లి విలాసాగర్ గ్రామాలలో మధ్యాహ్నం 12:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని బోయినపల్లి ఏఈ ప్రశాంత్ తెలిపారు

## మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కు సన్మానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు విజయం కోసం క్రియాశీల పాత్ర పోషించి కార్యకర్తలను ముందుకు నడిపించిన సారయ్య గౌడ్ ను మైనార్టీ సోదరులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేకు కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో కాకుండా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎమ్మెల్యే విజయ రమణారావుకు 8 వేల పైచిలుకు అధిక మెజార్టీ సాధించడానికి స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ వారి సహాయ సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేసిన సారయ్య గౌడ్ సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ప్రతి కార్యకర్తను ప్రోత్సహించి, అప్రమత్తం చేస్తూ విజయ రమణారావు విజయం కోసం ఆహోర్నిశలు కృషిచేసిన సారయ్య గౌడ్ కు సన్మానం చేసి అభినందించినట్లు వారు తెలిపారు. సారయ్య గౌడ్ ను సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ ఎండి ఖలీముద్దీన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సజ్జు, ఎండి అలిం భాయ్,ఎండి ఇక్బాల్, ఎండి ముజ్జుభాయ్,ఎండి గౌస్,ఎండి కాజా,ఎండి రఫిక్,ఎండి శష్మీర్ ఖాన్, దాసరి శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం కల్లెడ, తకళ్లపల్లి, గుల్లపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏపీఎం వి గంగాధర్ మంగళవారం పరిశీలించారు. కొనుగోల్లు వేగవంతం చేయాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట సి.సి. మంగ ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,సిబ్బంది, రైతులు ఉన్నారు.

## ఓటమిపై సమీక్షించిన జువ్వడి కృష్ణారావు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామంలో గత నెల ముప్పై నా జరిగిన శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి చెందడంతో అందుకు గల కారణాలను మంగళవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కార్యకర్తలతో కలిసి సమీక్షించారు. గ్రామంలోనీ కార్యకర్తలను కలిసి ఓటమి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగె కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థలైనటువంటి జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కృష్ణారావు కార్యకర్తలను కోరారు.




## రాష్ట్రస్థాయి బాలల కాంగ్రెస్లో ప్రతిభ చూపిన వినీల

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లా దమ్మన్న పేట విద్యార్థిని వినీల ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయిన రాజన్న సిరిసిల్ల జిల్లా దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వినీలను ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అభినందించారు.జిల్లా స్థాయి 31 వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఈనెల రెండున జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి నాలుగు ప్రాజెక్టులు ఎన్నిక కాగా మంగళవారం రాష్ట్ర స్థాయి పోటీలలో హైదరాబాదులో పాల్గొన్న దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పీ వీనీల రూపొందించిన ప్రాజెక్టు రుతు బంధన్ జాతీయ స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సైన్సు ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్, విద్యార్థిని పొన్నాల వినీలను జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ తోపాటు జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్యలు అభినందించారు.

## జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డికి నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల తెలంగాణ భవన్ లో జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తోట అగయ్య మాట్లాడుతూ సంపత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చీటీ నర్సింగరావు,జిందం చక్రపాణి,చిక్కాల రామారావు,బొల్లి రామ్మోహన్, కుంభాల మల్లారెడ్డి,మ్యాన రవి,దుమాల శ్రీకాంత్, సామల శ్రీనివాస్,గుడ్ల బాలకిషన్ లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హొంగార్డ్ కుటుంబానికి అండగా నిలిచి జిల్లా పోలీస్ యంత్రాంగం.

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో హొమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన అలీ బిన్ సయ్యద్ కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసులు అండగా నిలిచారు. హొంగార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆర్థిక సహాయం అందజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో హొంగార్డ్ గా విధులు నిర్వహిస్తు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన హొమ్ గార్డ్ ఆలి బిన్ సయ్యద్ కుటుంబానికి జిల్లా పోలీస్ యంత్రాంగం బాసటగా నిలిచింది. పోలీసులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించిన ఒక లక్ష ఇరవై వేల రూపాయలను వారి కుటుంబా సభ్యులకు మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ ను సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, సి.ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి సత్యం అనే నేను..

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి ఎమ్మెల్యేగా గెలుపొందిన మేడిపల్లి సత్యం రాజకీయ ప్రస్థానం ఉస్మానియా యూని వర్సిటీ నుండి మొదలైంది. 1980 జూన్ 25న జన్మించిన సత్యం ఉస్మానియా యూనివ ర్సిటీలో ఎం ఏ పొలిటికల్ సైన్స్ చేశారు. అలాగే పిహెచ్‌డి పూర్తి చేశారు. అయితే 2009లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం ఉవ్వెత్తున లేచిన సమ యంలో ఉస్మానియా విద్యార్థి జెఏసి ఉపాధ్య క్షుడిగా ఉద్యమంలో చురుకుగా పాల్గొ న్నారు. ఉద్యమం నేపథ్యంలో అప్పటి తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పడడంతో 2014 ఎన్నికల్లో సత్యం కు చొప్పదండి అసెంబ్లీ నుండి టీడీపి టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఓటమి చెందిన ప్పటికీ 15వేల ఓట్లు సాధించారు. అయినప్పటికీ పట్టు వదలని విక్రమా ర్కుడులా నియోజక వర్గాన్ని పట్టుకొనే ఉన్నారు. ఓ వైపు నియోజ కవర్గం సమస్యల పై పోరాడుతూనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా రు. 2014లో టీడీపి నుండి పోటీ చేసినప్పటికి యూనివర్సిటీలో ఎన్ఎస్యుఐ అధ్యక్షులుగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో పని చేసిన పరిచయాలతో కాంగ్రెస్ పార్టీ లో చేరి 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేశారు.






అప్పటి టీఆరెఎస్ అభ్యర్థి బోడిగే శోభ చేతిలో ఓటమి చెందినప్పటికీ సుమారు 50వేల ఓట్లు సాధించి నియోజకవర్గంలో పట్టు పెంచుకు న్నారు. బలమైన ప్రతిపక్షంగా ఉంటూ సమస్యల పై నిత్యం పోరాడారు. ఈ నేపథ్యంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పై వెంటనే స్పందిస్తాడనే గుర్తిం పుతో పాటు రెండు సార్లు ఓడిన సానుభూతి కూడా తోడు కావడంతో ఈ సారి విజయం వరించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాని రాష్ట్ర నాయకులు కాని ఎవరూ ప్రచారానికి రానప్పటికీ పార్టీ క్యాడర్ ను మమేకం చేసుకొని ఒంటి చేత్తో నియోజక వర్గాన్ని చుట్టి వచ్చారు. ఫలితంగా 37వేల భారీ మెజారిటీతో చొప్పదండి ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించారు. అలాగే విజయం సాధించడంతో పాటు మరో రికార్డ్ సొంతం చేసుకున్నారు. చొప్పదండి నియోజ కవ ర్గంలో 25 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం కాంగ్రెస్ విజయ బావుటా ఎగుర వేసిన ఘనతను సాదించారు. ఉన్నత విద్యా వంతుడైన మేడిపల్లి సత్యం గతం కంటే మెరుగ్గా చొప్పదండి నియోజ కవర్గం అభివృద్ధికీ కృషి చేస్తారని ఇక్కడి ప్రజలు ఆశిస్తున్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఖచ్చితం గా అమలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీలను ఖచ్చి తంగా అమలు చేస్తామని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. అలాగే నియోజకవర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## జిల్లాలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో సాదారణ ప్రసవాలు జరిగేలా తగిన చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అరోగ్య శాఖ సిబ్బంది, ప్రోగ్రాం అధికారులు మరియు స్త్రీ శిశు సంక్షేమ అధికారులతో గర్భిణి స్త్రీ లకు కల్పించాల్సిన సౌకర్యాలు, సాదారణ ప్రసవాలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాతాశిశు సంక్షేమంలో బాగంగా గర్భిణీలను గుర్తించి వారివివరాలను మొదటి త్రైమాసికంలోనే నమోదు చేయాలని, వారికి అవసరమైన టీకాలు అందించడంతో పాటు రక్తహీనతను కూడా నమోదు చేయించాలని తెలిపారు. రక్త హీనత ఉన్న వారిని గుర్తించి, వారికి హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచేలా అవసరమైన మందులను అందించాలని అన్నారు. జిల్లాలో సాధారణ కాన్పుల కంటే ఆపరేషన్ కాన్పులు అధికంగా ఉన్నందున, ప్రతి పిహెచ్సి లో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని,సాధారణ ప్రసవాల వైపు గర్భిణీలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణిలకు అన్ని విధాల ఆరోగ్య సేవలు అందించి మాతా, శిశు మరణాలు తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిడబ్ల్యుఓ సరస్వతి, డి సి హెచ్ ఎస్. డాక్టర్ కృష్ణప్రసాద్ ,ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సూపరింటెండెంట్ లు, అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కోనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగ వంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికా రులను సూచించారు. మంగళ వారం తీగలగుట్టపల్లి, నగునూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, రాష్ట్రంలో తూఫాను ప్రభావంతో అకాల వర్షాలు కురుస్తున్నందున జిల్లాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యం మొత్తం కొనుగోలు వేగవంతంగా పూర్తికా వాలని సూచించారు. వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేయాలని, కేంద్రాల్లో దాన్యం తడవకుండ టార్పలిన్లను కప్పాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, డిసిఓ రామానుజాచారి, డియం సివిల్ సప్లై రజనికాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 31 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



డిసెంబర్ 31 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం ఎఫ్.సి.ఐ డివిజనల్ మేనేజర్, కరీంనగర్, జిల్లాలోని రైస్ మిల్లర్లు , జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎఫ్.సి.ఐ కి సిఎంఆర్ రైస్ డెలివరీ చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులను చర్చించారు. అనంతరం మాట్లాడుతూ బాకీ ఉన్న బియ్యాన్ని డిసెంబర్ 31 గడువు లోగా ఎఫ్.సి.ఐ కి డెలివరీ చేయాలని , మిల్లర్ల సమస్యలను పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఎఫ్.సి.ఐ డిఎం కు సూచించారు. రైస్ మిల్లర్లు ప్రస్తుత సీజన్ ఖరిఫ్ 23-24 ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేసి తద్వారా రైతులకు సత్వరమే చెల్లింపులు జరిగేలా సహకరించాలని కోరారు. డివిజనల్ మేనేజర్ ఎఫ్.సి.ఐ కరీంనగర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావం ద్వారానే అద్భుత ఫలితాలు

**- సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణపై జిల్లా పోలీసులను అభినందించిన - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది కృషి అభినంద నీయమని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు స్థానిక సుమంగళి గార్డెన్లో మంగళ వారం జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫి కేషన్ వెలువడిన రోజు నుండి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికా రులు, సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో, క్రమశిక్షణతో అప్రమ త్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అవస రమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైం దని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధులను మరింత సమర్ధ వంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించిన BSF అధికారులను జిల్లా ఎస్పీ శాలువా పూలమాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు ,భీమ్ రావు ,జనార్ధన్ రెడ్డి, డిఎస్పి లు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, డి.వి రంగా రెడ్డి, సి.ఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, BSF అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్ భర్త భూతు పురాణం పై ఉద్యోగుల కంప్లైంట్

**- ముకుమ్మడిగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న మున్సిపల్ ఉద్యోగులు - కౌన్సిలర్ భర్తపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ముస్సిపల్ ఉద్యోగి పై బూతు పురాణం చదివిన మహిళా కౌన్సిలర్ భర్త పై సిరిసిల్ల పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ఏఈగా పనిచేస్తున్న నరసింహా స్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే సిరిసిల్ల పట్టణం 37 వ వార్డులో ఉదారవాగు కాలువ నిర్మాణ పనులను ఏఈ నరసింహస్వామి గత నవంబర్ 23న ఉదయం పరిశీలిస్తుండగా ఆ వార్డు కౌన్సిలర్ దిడ్డి మాధవి భర్త రాజు వాగ్వివాదానికి దిగాడని బాధితుడు నరసింహస్వామి వెల్లడించారు. కాలువ నిర్మా ణాన్ని తాను సూచించిన విధంగా చేయాలని కౌన్సిలర్ భర్త ఆదేశించారని, తాను మాత్రం ఇంజనీరింగ్ నిబంధనల మేరకు పరిశీలించి నిర్మాణం చేస్తానని బదులిచ్చినట్లు బాధితుడు తెలిపారు. అయితే తన సమాధానానికి ఆగ్రహం చెందిన కౌన్సిలర్ భర్త దిడ్డిరాజు తనను కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషించాడని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన జరిగిన



సమయంలో తనతోపాటు మరో ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారని ఆయన ఫిర్యాదులో వెల్లడించారు. అదే సమయంలో దిడ్డి రాజు అనుచరుడైన గాలి రాజు కూడా తనను అసభ్య పదజాలంతో దూషించారని, చంపుతామని బెదిరించాలని వెల్లడించారు. సంఘటన జరిగిన రోజున తాను ఎలక్షన్ డ్యూటీలో ఉన్నందువల్ల, సంఘటన పై తీవ్ర మనస్థాపానికి గురైనందువల్ల ఫిర్యాదు చేయడంలో జాప్యం జరిగిందని, తనను కులం పేరుతో దూషించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏఈ నరసింహస్వామి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**- మూకుమ్మడిగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఉద్యోగులు**

సిరిసిల్లలోని 37 వ వార్డు కౌన్సిలర్ భర్త దిడ్డిరాజు బూతు పురాణం పై ఫిర్యాదు చేసేందుకు మున్సిపల్ కార్యాలయంలోని ఉద్యోగులందరూ పోలీస్ స్టేషన్కు చేరుకోవడం చర్చనీయాం శమైంది. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగుల తో పాటు సుమారు 50 మంది ఉద్యోగులు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఏఈ నరసింహస్వామికి సంఘీభావం ప్రకటించారు. కౌన్సిలర్ భర్త పై ఫిర్యాదు చేసేందుకు బాధితునితోపాటు ఒక్క మున్సిపల్ కమిషనర్ మినహా మిగతా ఉద్యోగులందరూ పోలీస్ స్టేషన్ కు తరలి రావడం, సుమారు రెండు గంటల పాటు ఫిర్యాదు చేసేందుకు వేసి ఉండడం పట్టణంలో తీవ్ర చర్చకు దారి తీసింది.